## గ్రామ, వార్డు సచివాలయాలకు జనవరి 1నుంచి మార్గదర్శకాలు అమలు

**జీఎస్‌డబ్ల్యుఎస్ మొబైల్ యాప్ ద్వారా హాజరు నమోదు**

**విశాలాంధ్ర బ్యూరో-పాడేరు :** గ్రామ & వార్డు సచివాలయాలకు నెలవారీ జీతాల చెల్లింపు వాడుకలో ఉన్న సూచనల ప్రకారం బయోమెట్రిక్ హాజరుతో సమానంగా ఉండాలని కలెక్టర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రోజువారీ హాజరును గుర్తించడానికి జీఎస్‌డబ్ల్యుఎస్ హాజరు మొబైల్ యాప్‌ను ఉపయోగించడం తప్పనిసరి ఆదేశించారు. అన్నిరకాల సెలవులను హెచ్ఆర్ఎంఎస్ పోర్టల్ ద్వారా మాత్రమే సమర్థ అధికారుల నుండి ముందస్తు అనుమతితో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు గ్రేడ్ 1-వి, వీఆర్‌వో గ్రేడ్-1తో సహా అన్ని గ్రామ & వార్డు సచివాలయ సిబ్బందికి వారి హాజరును గుర్తించడానికి మినహాయింపు లేదన్నారు. సచివాలయ స్థాయిలో అందించాల్సిన కార్యనిర్వాహకులు, సేవలు అందుబాటులో లేకపోవడం పట్ల ఒక్క పౌరుడికి కూడా అసంతృప్తి ఉండకుండా చూసుకోవాలని హెచ్చరించారు. పైన పేర్కొన్న మార్గదర్శకాలను అక్షరాలా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## పురంధేశ్వరి సమక్షంలో బీజేపీలో చేరిన కంబాల శ్రీనివాసరావు

- భారీగా చేరికలు... జన సంద్రంగా గోకవరం
- హాజరైన అతిరథ మహా రథులు

**విశాలాంధ్ర-దేవీపట్నం :** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి ఆధ్వర్యంలో విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు, ఆయనతో దళిత నాయకులు వరసాల ప్రసాద్‌తో పాటు సుమారు 150మంది బుధవారం బిజెపిలో చేరారు. భారీగా జన సమీకరణను చేపట్టగా జగ్గంపేట నుండి గోకవరం వరకు గోకవరం నుండి రాజమండ్రి వరకు కాషాయ జెండాలు రెపరెపలాడగా రోడ్లన్నీ జన సంద్రంగా మారి సుమారు పది వేల మంది పైబడి హాజరయ్యారు. కంబాల శ్రీనివాసరావు చేరిక ఉమ్మడి తూర్పు గోదావరితో పాటు అల్లూరి జిల్లాల్లో బిజెపి బలోపేతం అవుతుందనే ఆశాభావం వచ్చిన బిజెపి పెద్దలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ నేడు క్రైస్తవుల పర్వదినం క్రిస్మస్‌తో పాటు మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్ పాయ్ 100వ పుట్టినరోజు అని వాజ్ పాయ్ బిజెపికి చేసిన సేవలు ఆయన కీర్తి ప్రతిష్టలను ఆమె కొనియాడారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ బిజెపి ఫ్లోర్ లీడర్ విశాఖ ఎంపీ విష్ణు కుమార్ రాజు మాజీ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు సోమువీర్రాజు మాట్లాడుతూ కేంద్రం లో బిజెపి ప్రభుత్వం సాధిస్తున్న విజయాల పరంపర ను వివరించారు. అనంతరం బిజెపిలో జాయిన్ అయిన కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ 2022నుండి రామసేన పరి రక్షణ కమిటీ ఏర్పాటు ద్వారా పలు సామాజిక సేవలు చేపడుతున్నామని, భారతదేశం లో సర్వమత సమ్మేళనంలో మతం ఒక జీవన విధానమే నని మతానికి దేవునికి మధ్య విద్రోహ శక్తులు కుట్రలు పన్ను తున్నారన్నారు. భారతదేశ ఆర్థిక స్థితిగతులు మోడీ వలనే మెరుగు పడుతున్నాయన్నారు. భారతదేశ రక్షణ వ్యవస్థను మోడీ పటిష్టపరిచారన్నారు. ఏపిలో ప్రాంతీయ పార్టీలకు ధీటుగా బిజెపి దూసుకెలుతుందన్నారు. వాజ్‌పాయ్ పుట్టినరోజున బిజెపిలో చేరటం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా రాష్ట్ర బిజెపికి చెందిన ముఖ్య నాయకులు టిడిపి జనసేన బిజెపి లకు చెందిన స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ సందర్భంగా రగ్గులు పంపిణీ

**విశాలాంధ్ర-ఎటపాక:** కృష్ణవరం, కాపుగొంపల్లి, పట్టుచీర, విస్సాపురం చర్చి కలి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణవరం చర్చిలో కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుక నిర్వహించారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంఘస్తులకు పాస్టర్ ఏసుదాసు, రజినీ, పాస్టర్ అశోక్ ఆధ్వర్యంలో స్థానిక పెద్దలు చిచడి సూరిబాబు, రాజు, దానే రాజు చేతుల మీదుగా దుప్పట్ల పంపిని చేశారు. ప్రభువును కొలుస్తూ భక్తులు ఆలాపించిన దైవభక్తి గీతాలు, కీర్తనలు అలరించాయి. వినాయకపురం క్రీస్తు మందిరం చర్చి పాస్టర్ రెవ.పాల్రాజ్ ఆధ్వర్యంలో క్రీస్తూ బోదనలు చేపట్టారు. గౌరీదేవి పేట ఏసుక్రీస్తు సీయోను మినిస్ట్రీస్ పాస్టర్ నవీన్ లాజరస్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

## సీపీఐ నేత మంగరాజు సేవలు మరువలేనివి

**విశాలాంధ్ర-ఎటపాక :** సీపీఐ నేత కామ్రేడ్ కందుకూరి మంగరాజు సేవలు మరువలేనివని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. బుదవారం ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో సిపిఐ నాయకులు, మాజీ సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, స్వర్గీయ అమరజీవి కామ్రేడ్ కందుకూరి మంగరాజు వర్ధంతి సందర్భముగా అయన స్థూపానికి నివాళులర్పించి మాట్లాడారు. ముందుగా ఆయన స్థూపం వద్ద సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యన్నారాయణమూర్తి, అల్లూరి జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ, కుటుంబ సభ్యులు ఆయన సతీమణి ఉప సర్పంచ్ కందుకూరి స్వర్ణ, కుమారుడు సుధీర్ చంద్ర, సీపీఐ బృందం నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడినా నేతని, పోలవరం నిర్వాశితుల సమస్యలపై తను చివరి వరకు పోరాడినా వ్యక్తి మంగరాజనీ, అయన మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. నిత్యం ప్రజల సమస్యలపై దృష్టి పెట్టీ వారికి న్యాయం జరిగే వరకు ప్రజల నిలబడి వారిపక్షాన పోరాడేవారని, అంతేకాకుండా నిర్వాసిత సమస్యలపై ధర్నాలు చేపట్టి వారికి న్యాయం జరిగేలా పోరాడేవారన్నారు. అటువంటి నాయకులు మన మధ్యలేకపోవడం దురదృకరమని నాలుగు మండలాల సీపీఐ నాయకులు అన్నారు. సిపిఐ పార్టీకి అయన తీరనిలోటని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు గుజ్జా మోహన్‌రావు, సహాయ కార్యదర్శి వాసం రాము, ఎంపీటీసీ కంటే రాజు, మండల కార్యదర్శి ఎలీషాల, నాగరాజు, లంబు శ్రీనివాసరావు, వల్లభనేని సత్య నారాయణ బలుసు పాపారావు, కర్నాటి ఏసు, చూడ చంద్రరావు, పద్దం సత్తెమ్మ, వరదా బ్రహ్మం, కందుకూరి సూర్య నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల యాజమాన్యం నిర్లక్ష్యంవల్లే విద్యార్థి మృతి

**గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి బూడిద మాధవరావు**

**విశాలాంధ్ర-కొయ్యూరు :** కొయ్యూరు గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న వంతల మనోజ్ తేజ్ మృతి చెందడానికి పాఠశాల యాజమాన్యం విద్యాశాఖ అధికారులు ప్రధాన కారణమని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి బూడిద మాధవరావు అన్నారు. బుధవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి ఈనెల 13వ తేదీన పాఠశాల నుండి బయటకు ఎందుకు వెళ్ళాడని, బయటకు వెళ్లడానికి ప్రధాన కారణం ఏంటని స్కూల్ బయటకు వెళ్తుంటే అక్కడున్నటువంటి వార్డెన్ ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ముఖ్యంగా పాఠశాల నుండి విద్యార్థులు బయటకు వెళ్లాలంటే ఉపాధ్యాయులు అనుమతి లేనిదే విద్యార్థులు పాఠశాల నుండి బయటకు వెళ్లడానికి వీలు లేదని అలాంటప్పుడు ఆ విద్యార్థి ఎలా బయటికి వెళ్లాడని డిమాండ్ చేశారు. వీటన్నిటికీ పాఠశాల యాజమాన్యం గిరిజన విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు బయట ప్రాంతాలకు వెళ్లి చెడు వ్యసనాల బారిన అలవాటు పడిపోవడం జరుగుతుందని వారు అన్నారు. ఆ అలవాట్లు వల్ల విద్యార్థులు ఏం చేస్తున్నారో స్పృహ కోల్పోయి వ్యవహరిస్తూ తిరుగుతున్నారన్నారు. పాఠశాలల్లో విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ లోపించడం కూడా ప్రధాన కారణమని వారు అన్నారు. అధికారులు నిత్యం పర్యవేక్షణ ఉన్నట్లయితే విద్యార్థులు కూడా ఇతర ప్రాంతాలకు వెళ్లే అవకాశం ఉండదని అలాంటప్పుడు ఇలా విద్యార్థులు మృతి చెంది తల్లిదండ్రులకు కడుపుకోత నికల్చరని వారు అన్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు పాఠశాలలపై పూర్తిస్థాయిలో దృష్టిసాదించాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యేపై నిరాధార ఆరోపణలు మానుకోవాలి

**విశాలాంధ్ర-కూనవరం :** స్థానిక ఎమ్మెల్యే మిర్యాల శిరీషదేవిపైన ఎమ్మెల్సీఅనంతబాబు నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికదాని తెలుగుదేశం కార్యకర్తలు అన్నారు. టేకులబోరులోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. సొంత కారుని కూడా అంబులెన్సుగా మర్చి సేవ చేస్తున్న ఎమ్మెల్యేని ప్రజలు ఆదరిస్తున్నారని అది చూసి ఓర్వలేక నిందలు వేయడం మంచిది కాదన్నారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎడవెల్లి భాస్కరరావు, మాజీ ఎంపీపీ మండల ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు, రసూల్,షరీఫ్ సీనియర్ నాయకులు బండారు సాంబయ్య, చౌదరి సీతారాములు, భూత్ ఇంచార్జ్ ఎడ్ల రాంబాబు, నాచుపల్లి వెంకటేశ్వర్లు, ఎడ్ల వెంకటేష్, పారి సోమయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## 27న మెగా రక్తదాన శిబిరం

**విశాలాంధ్ర-పాడేరు :** అల్లూరి సీతారామరాజు కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు ఏఎస్ దినేష్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ అభిషేక్ గౌడ్ ఆదేశాలమేరకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో 27న కాఫీ హౌస్ మెయిన్ రోడ్డు వద్ద మెగా రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి గౌరీ శంకర్రావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రస్తుతం ఏరియా హాస్పిటల్ ఉన్న బ్లడ్ బ్యాంకులో పూర్తిగా రక్త నిల్వలు అందుబాటులోలేని కారణంగా ఈ కార్యక్రమాన్ని అత్యవసరంగా నిర్వహిస్తున్నామని కావున యువతి యువకులు స్వచ్ఛంద సేవా ప్రతినిధులు సచివాలయ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పోలీస్ శాఖ, వైద్యశాఖ, ఎన్జీవోస్ అందరూ పాల్గొని రక్తదానం చేయాలని పిలుపు నిచ్చారు. అలాగే ప్రతి ఒక్కరూ రక్తదానంపై ప్రజల్లో అవగాహన కల్పించి సహకరించవలసిందిగా కోరారు.

## సీలేరు పిహెచ్‌సి ఎంపీహెచ్‌ఈఓ ఆకస్మిక మృతి

**విశాలాంధ్ర-సీలేరు :** జీకేవీధి మండలం సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య విస్తరణాధికారి(ఎంపీహెచ్‌ఈఓ)గా విధులు నిర్వహిస్తున్న కే.జోజిబాబు ఆకస్మికంగా మృతి చెందారు. దీనికి సంబంధించి సీలేరు పీహెచ్‌సి వైద్యాధికారి ఎస్‌కె.మస్తాన్‌వల్లీ తెలిపిన వివరల మేరకు. జోజిబాబు క్రిస్మస్ పండుగను తన కుటుంబ సభ్యులతో జరుపుకోవడానికి తన స్వగ్రామమైన ఏలేశ్వరం వెళ్లారని, మంగళవారం రాత్రి ఒంటి గంట సమయంలో అతనికి ఊరిపి అందక(కార్డియోక్రస్ట్‌తో) అస్వస్థతకు గురికావడంతో వెంటనే కుటుంబ సభ్యులు పిఠాపురం హాస్పటల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందారని తెలిపారు. ఆయన నలుగురు కుమారులు ఉన్నారని, జోజిబాబు గత ఏడాదిగా సీలేరు పిహెచ్‌సిలో విధులు నిర్వహిస్తున్నారన్నారు.

## ఇస్కో సంస్థ ద్వారా మహిళా గ్రూపులకు నిత్యవసర సరుకులు పంపిణీ

**ఇస్కో సంస్థ ఆర్గనైజర్ పిడి శ్రీనివాస్**

**విశాలాంధ్ర-కొయ్యూరు :** గ్రూపులుగా ఏర్పడిన మహిళలు అందరికీ 55 రకాల తో కూడిన నిత్యవసర సరుకులు అందజేయడం జరిగిందని ఇస్కో సంస్థ ఆర్గనైజింగ్ పీడీ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం మండలంలో గ్రూపులుగా ఏర్పడిన మహిళలకు 1450 విలువచేసే 55 రకాల వస్తువులను వెయ్యి రూపాయలకు మహిళలకు అందివ్వడం జరిగిందని పిడి శ్రీనివాస్ అన్నారు. ముందుగా పది మంది చొప్పున ఒక గ్రూపుగా ఏర్పడి వారానికి 250 రూపాయలు చొప్పున నాలుగు వారాలపాటు కట్టాలన్నారు. ఈ విధంగా ఆరు నెలలు పాటు సక్రమంగా కొనసాగినట్లయితే ఆ గ్రూపులకు లక్ష రూపాయలు నుండి 5 లక్షల వరకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. సంస్థ నుండి ఇచ్చే రుణాలు కూడా నగదు రూపంలో కాకుండా వస్తువు రూపంలోనే అందివ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇదేవిధంగా ఇప్పటికే విజయనగరం శ్రీకాకుళం నర్సీపట్నం అల్లూరి సీతారామరాజు జిల్లాలో గ్రూపులకు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి డివిజన్ నర్సీపట్నం డిపిఎం ఎం వెంకట్ మండల ఎగ్జిక్యూటివ్ రాజు సుమ్మర్ల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## 27న విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద నిరసన

**హాజరుకావాలని వైకాపా శ్రేణులకు రాజన్నదొర పిలుపు**

**విశాలాంధ్ర-సాలూరు :** కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో విద్యుత్ ఛార్జీలు భవిష్యత్‌లో పెంచమని చెప్పడంతో పాటు తగ్గిస్తామని అబద్ధపు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని మాజీ ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. హామీని విస్మరించి నేడు పెద్ద ఎత్తున విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారం మోపిందన్నారు. నవంబర్ నెలలో 6072.86 కోట్లు,డిసెంబరు లో 9412.50 కోట్లు మెత్తం కలిపి ఆరునెలల వ్యవధిలో 15,485 కోట్లరూపాయలు ప్రజలపై భారం వేసి బాదుడే బాదుడు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఎస్సీ, ఎస్టీ లకు 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితం అయినప్పటికీ వారినుండి కూడా కూటమి ప్రభుత్వం వేలకొలది బిల్లులను వసూలుచేస్తుందన్నారు. పేదలపై విద్యుత్ ఛార్జీల రూపంలో కూటమి ప్రభుత్వం మోపుతున్న పెనుభారాన్ని తగ్గించాలని కోరుతూ వైసీపీ అధినాయకత్వం పిలుపు మేరకు శుక్రవారం ఉదయం 10:30కి స్థానిక విద్యుత్ కార్యాలయ వద్ద నిరసన తెలిపి అధికారులకు వినతిపత్రం అందించనున్నామన్నారు. ఈ కార్యక్రమానికి వైకాపా శ్రేణులతో పాటు విద్యుత్ వినియోగదారులు పెద్దఎత్తున పాల్గొనాలని రాజన్నదొర పిలుపునిచ్చారు.

## అకాల వర్షాలు... అన్నదాతకు కన్నీళ్లు

**విశాలాంధ్ర-జియ్యమ్మవలస :** మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల వలన పత్తి కూడా తడిసి నేలపై రాలిపోయిన కారణంగా దిక్కుతోచని స్థితిలో ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితిలో అన్నదాతలు ఆవేదనకు గురవు తున్నారు. ఈతుఫాను ప్రభావం కారణంగా ఒట్టిగడ్డ ఎడమ కాలువ పరిసర ప్రాంతాల్లో ఉన్న చాలా ఎకరాలలో ఈ పరిస్థితి నెలకొని ఉంది. కాగా ఈ పరిస్థితి ఇలా ఉంటే వ్యవసాయ శాఖ అధికారులు గానీ రెవెన్యూ శాఖ అధికారులు గానీ నష్టాలను అంచనా వేసే పరిస్థితుల్లో లేనట్టుగా కనబడుతుంది. ఎంతసేపు కార్యాలయాలకు వెళ్ళామా, ఇళ్లకు వచ్చామా అనే చందంగా అధికారులు తయారయ్యారు. ముఖ్యంగా సచివాలయంలో ఉన్న వ్యవసాయ శాఖ అధికారులు గాని విఆర్వోలు గాని పట్టించుకోవడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అర్నాడ పంచాయతీలో తుమ్మిగూడ, కొత్తవలస లతోపాటు మండలంలోని పలు గ్రామాలలో ఇదే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా రెవెన్యూ శాఖ అధికారులు పంట నష్టాల పరిశీలనలో చొరవ చూపి నష్టపోయిన అన్నదాతలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## విద్యుత్ షాక్‌కు గురైన పారిశుధ్య కార్మికుడు

**విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ :** విధి నిర్వహణలో ఉన్న అప్కాస్ విధాన పారిశుధ్య కార్మికుడు జలగడుగుల సత్తిరాజు బుధవారం విద్యుత్తు షాక్‌కు గురయ్యాడు. తొమ్మిదవ వార్డు పల్లెం వారివీధి జంక్షన్ వద్ద ఐరన్ ఎలక్ట్రికల్ పోల్‌కు కాలు తగిలి కరెంట్ షాక్ వలన వెంటనే సొమ్మసిల్లి పడిపోయాడు. సహచర సిబ్బంది మున్సిపల్ అధికారులకు తెలియ జేయడంతో సానిటరీ ఇన్స్పెక్టర్ కెవిపి రాజు సకాలంలో సంఘటనా స్థలం వద్దకు చేరుకొని షాక్‌కు గురైన పారిశుధ్య కార్మికుడను సిబ్బందితో కలిసి స్థానిక జిల్లా ఆసుపత్రిలో జాయిన్ చేసి వైద్యం అందజేశారు. వర్షాలు పడుతున్న కారణం గా ఇనుప విద్యుత్ స్తంభం వద్ద ఎటువంటి భద్రత లేకపోవడంతో సత్తి రాజు షాక్ కు గురయ్యాడని శానిటరీ ఇన్స్పెక్టర్ తెలిపారు. సత్తిరాజు ప్రణాపాయం నుంచి తప్పించుకోవటంతో సాటి కార్మికులు ఊపిరి పీల్చుకున్నారు.

## పోలీస్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ :** జిల్లాలోని బలిజిపేట మండల పోలీసుస్టేషన్‌లో హెూం గార్డ్‌గా విధులు నిర్వర్తించిన భూరి నారాయన స్వామి (హెచ్.సి 516) ఇటీవలే మృతిచెందారు. ఈసందర్భంగా ఆయన సతీమణి భూరి శారదకు పార్వతీపురం పట్టణ సిఐ కె. మురళీధర్, ఎస్ఐ ఎం. గోవింద సమక్షంలో పట్టణ పోలీస్ స్టేషన్లో వృద్ధ మిత్ర కోఆర్డినేటర్‌గా విధులు నిర్వర్తిస్తున్న హెడ్ కానిస్టేబుల్ కొమిరి కృష్ణమూర్తి రూ.5000 నగదు, బట్టలు అందజేశారు. అలాగే పట్టణంలోని పలువురు వృద్ధులుకు, దివ్యాంగులకు, మహిళలకు రగ్గులు, స్టీలు గ్లాసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిడగల్లు, జోగంపేట గ్రామాల్లో బెల్టు షాపులపై దాడులు

**విశాలాంధ్ర-సీతానగరం :** మండలంలోని నిడగల్లు, జోగంపేట గ్రామంలో బెల్ట్ షాపులపై దాడులుచేసి రెండు కేసులు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ అండ్ ప్రొఫెషన్ సీఐ పద్మావతి తెలిపారు. వారివద్ద నుండి ఎనిమిది మద్యం సీసాలు చెప్పున మొత్తంగా 16 మద్యం సీసాలు స్వాధీనం చేసుకోవడం జరిగినదన్నారు. సీతానగరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎటువంటి అక్రమ మద్యం అమ్మకాలు మరియు నాటు సారాయి విక్రయాలు జరిగినచో కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రైవేట్ మద్యం షాపుల్లో ఎం ఆర్ పి ధరల కంటే అధిక ధరలకు విక్రయించినచో 944090 2373 నెంబర్‌కి కాల్‌చేసి సమాచారం ఇవ్వాల్సిందిగా తెలిపారు. సమాచారం ఇచ్చినవారి వివరములను గోప్యంగా ఉంచబడునని చెప్పారు.

## తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్**

**విశాలాంధ్ర-పార్వతీపురం :** అల్పపీడనాలతో అకాలవర్షాలు రైతుల పాలిట శాపంగా మారాయని, జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో తడిసిమొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు డిమాండు చేశారు. పాలకొండ మండలంలోని వెలగవాడ గ్రామానికి చెందిన అల్లు కోటేశ్వరరావు యొక్క తడిసి మొలకెత్తిన ఓవులతో ఉన్నవరిపంటను పొలంలో ఆయన పరిశీలించారు. పక్వానికి వచ్చిన వరిచేలను కోయక తప్పనిపరిస్థితి అదే సందర్భంలో గత పదిరోజులుగా కురుస్తున్నవర్షాలకు ప్రభుత్వం ప్రచారం చేసినప్పటికీ తప్పని పరిస్థితుల్లో రైతు యొక్క పంట వర్షాలకు ఓవుతో మరియు కుప్పలు వేసిన చేలలో నుండి కూడా తడిసిన ధాన్యం మొలక రావడం జరుగుతుందన్నారు. ఈపరిస్థితుల్లో అక్కడక్కడ ధాన్యం రంగు మారిన పరిస్థితులు కూడా ఏర్పడుతున్నాయన్నారు. ప్రకృతి వైపరీత్యంవల్ల జరిగిన పంట నష్టంగా గుర్తించి, ధాన్యం సేకరణ నిబంధనలలో మినహాయింపు ఇచ్చి ధాన్యం సేకరణ చేసి నష్టం జరిగిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఇప్పటికే ఎకరాకు 20 వేల రూపాయలకు పైగా పెట్టుబడి పెట్టగా పంట తడిసి మొలక రావడంతో అపార నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని రైతుల ధాన్యాన్ని కొనుగోలుచేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు రైతుల దగ్గర ఉన్న ధాన్యాన్ని నేరుగా వ్యవసాయ సహాయకుల ద్వారా దగ్గరున్నమిల్లులకు తరలించే చర్యలు కూడా చేపట్టాలని కోరారు. గడచిన మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తడిచిన వరిపంట నష్టాన్ని కూడా అంచనా వేయాలని డిమాండ్ చేశారు. ఆయనతోపాటు జిల్లా ఉపాధ్యక్షులు వావిలపల్లి రమణమూర్తి, పామోటి వైకుంఠరావు, శీమల కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## రెండురోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు

**విశాలాంధ్ర-సీతానగరం/పార్వతీపురం :** పార్వతీపురం మన్యం జిల్లాలో గత రెండు రోజులుగా నిరంతరాయంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతున్నాయి. రైతులు వరి చేళ్లను పొలాల్లో కుప్పలు వేశారు. నిరంతరముగా కురుస్తున్న వర్షాల వల్ల తాత్కాలికంగా వేసిన కుప్పలువలన తడుస్తాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో పంట పూర్తిగా పండినప్పటికీ కోయలేని పరిస్థితి ఏర్పడిందనేఆవేదన కూడా వ్యక్తం చేస్తున్నారు. గతంలోఎప్పుడు కూడా డిసెంబర్ నెలలో వర్షాలు పడిన సందర్భం జిల్లాలో చోటు చేసుకోలేదు.మన్యం జిల్లాలో బుధవారం ఉదయం నాటికి 337.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదుజరిగిందని అధికారులు తెలియజేశారు. ఎక్కువ వర్షపాతం(41.8 పార్వతీపురం జిల్లా కేంద్రంలోని నమోదు కావడం గమనార్హం. వీరఘట్టం 10.6, సీతంపేట 22.4, భామిని 23.6, పాలకొండ 7.2 ,కొమరాడ 20.2, గుమ్మలక్ష్మీపురం 24.2, కురుపాం 23.8, జియ్యమ్మవలస 17.4, గరుగుబిల్లి 16.4, పార్వతీపురం 41.8, మక్కువ 31.2, సీతానగరం 24.8, బలిజిపేట18.6, సాలూరు 30.6, పాచిపెంట 24.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో సరాసరి 22.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. ఇదిలా ఉండగా జిల్లాలో ధాన్యం చేతికి వచ్చిన సమయంలో అకాల వర్షాల వలన రైతులకు నష్టాలు జరిగినట్లు స్పష్టంగా తెలుస్తుంది.దీనికోసం క్షేత్రస్థాయిలో వ్యవసాయ, రెవిన్యూఅధికారులు సందర్శించి రైతులను ఆదుకోవాలని ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

## సువర్ణముఖి నదిలోకి 200 క్యూసెక్కుల నీరు విడుదల

**విశాలాంధ్ర-మక్కువ :** మండలంలోని గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలుకు గాను సంబర గ్రామ సమీపంలో ఉన్న వెంగళరాయ సాగర్ జలాశయాన వరద నీరు వచ్చి చేరడంతో సువర్ణముఖి నది లోకి 200 క్యూసెక్కుల నీటిని బుధవారం విడిచిపెట్టారు. జలాశయంలోకి వరద ఎక్కువైతే స్వల్ప క్యూసెక్కుల నీటిని నదిలోకి విడిచిపెట్టనున్నట్లు ఇరిగేషన్ జే.ఈ. రాజశేఖర్ తెలిపారు.

## అన్నదాతకు, గుండె కోత

**విశాలాంధ్ర-పాచిపెంట :** గత వారం రోజులుగా బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా ప్రతిరోజు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కోతలు కాని ఆలస్యంగా కోతలు అయిన వరి చేలుకు పంట మదుల్లో ఉండి పోవడంతో కురిసిన వర్షాలు వలన పంట మొదల్లో నీరు చేరి వరిచేలు పండించిన రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు ఈ ఏడాది రైతన్నలకు ప్రకృతి కన్నెర్ర చేయడంతో అన్నదాతలకు గుండె కోత మిగిల్చిందని పలువురు రైతులు వాపోయారు. అదేవిధంగా వాణిజ్య పంటలైన మొక్కజొన్న పంట ఈ మండలంలో అధిక విస్తీర్ణంలో మెట్టు భూములు ఉన్నందున రైతులు మొక్కజొన్న పంటపై ఆసక్తి కనపరచడంతో అధిక సంఖ్యలో రైతులు మొక్కజొన్న విస్తీర్ణంగా నాటారు. ఈ అకాల వర్షాల వలన ఏపిగా పెరిగిన మొక్కజొన్న పంటకు పంట మదుల్లో నీరు చేరి ఇవ్వకపోవడంతో మొక్కజొన్న పంట ఎర్రబారి పోతుందని భయంతో మొక్కజొన్న రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ ఈ ఏడాది పలుమార్లు తుఫాను కారణంగా రైతన్నలు వేసిన పంటలు చేతికొచ్చే వరకు నమ్మకం లేకపోవడంతో రైతన్నలు భయపడుతున్నారు . పెట్టుబడులు లేక వేలాది రూపాయలు చేతప్పులు మరియు అధిక వడ్డీలకు తీసుకొచ్చిన అప్పుల ఏ విధంగా తీర్చగలమనిభయం రైతన్నలను వెంటాడుతుంది.

## ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం 50వ వసంతాల గోడపత్రికలను విడుదల

**విశాలాంధ్ర-పార్వతీపురం :** ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం 50 వసంతాలుపూర్తి చేసుకోబుతున్న సందర్భంగా గోడపత్రికలను పార్వతీపురం ఐటీడీఏ పిఓ అశుతోష్ శ్రీవాస్తవ్ ఆవిష్కరించారు.ఈవిజయోత్సవసభను తెలంగాణ రాష్ట్రం భద్రాచలంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒరిస్సా, చతిస్గడ్, మహారాష్ట్రల నుండి ఆదివాసీ, గిరిజన అభ్యుదయ సంఘంతోపాటు ఇతర గిరిజన సంఘనాయకులు, ఐదు రాష్ట్రాలు ఎంఎల్ఏలు, ఎంపీలు, మంత్రులు పాల్గొంటారని తెలిపారు. ఈగోడపత్రిక ఆవిష్కరణలో సంఘ అధ్యక్షులు ఆరిక చంద్రశేఖర్, దోని సురేష్, రామకృష్ణ, దుక్క సీతారాం, ఆర్పిఎస్ దోర లక్ష్మణదొర తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా రాజీనామా చేయాలి

**విశాలాంధ్ర-కురుపాం :** భారత రాజ్యాంగ నిర్మాత, అణ గారిన ప్రజల ఆశాజ్యోతి బీ ఆర్ అంబేద్కర్ పై రాజ్యసభలో అవమానకరమైన, అప్రతిష్ఠాకరమైన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా తక్షణమే మంత్రి పదవికి రాజీనామా చేయాలని సామాజిక చైతన్య వేదిక ఉత్తరాంధ్ర కన్వీనర్ పీ.రంజిత్‌కుమార్ డిమాండ్ చేసారు.ఈ మేరకు రంజిత్ కుమార్ ఒక ప్రకటన విడుదల చేసారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ బీజేపీ, అమిత్ షా అహంకారానికి ఈ వ్యాఖ్యలు నిదర్శనం అని అన్నారు.ఇటువంటి వ్యాఖ్యలు మానుకోవాలని డిమాండ్ చేసారు. లేదంటే అణగారిన వర్గాల ప్రజల నుండి తీవ్రమైన ప్రతి ఘటన తప్పదని హెచ్చరించారు.



# ఘనంగా క్రిస్మస్ పర్వదిన వేడుకలు

**విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ :** స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం పారిశుద్ధ కార్మికుల ఆధ్వర్యంలో క్రిస్టమస్ వేడుకలు నిర్వహించారు.మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ కెవిపి రాజు, సిఐటియు జిల్లా కోశాధికారి జివి రమణ కేక్ కట్ చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ క్రిస్మస్ ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా, ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు జరుపుకునే మతపరమైన, సాంస్కృతిక పండుగని, కార్మికులందరూ మతాలకతీతంగా సోదర భావంతో మెలగాలని అన్నారు. మత ఉన్మాదపు శక్తులు కార్మికుల మధ్య మత వైరుధ్యాలను సృష్టించి కార్మికులను చిన్నాభిన్నం చేసే ప్రయత్నాలు చేపడుతుందని, అటువంటి మత ఉన్మాదపు దాడులను అరికట్టేందుకు కార్మికులందరూ ఐక్యంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పారిశుద్ధ్య యూనియన్ నాయకులు ఎన్ శంకర్రావు, చీపురుపల్లి సింహాచలం, మామిడి శివ, బి.రాజేష్, బంగారు రవి, మంగళగిరి శ్రీను, గంగేలు, పాపమ్మ, ఇప్పలమ్మ, సుజాత, జి లక్ష్మి అనిల్ పాల్గొన్నారు.

**పార్వతీపురం :** మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు

ఆధ్వర్యంలో పార్వతీపురంలోని ఆయన స్వగృహం వద్ద బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనముగా జరిగాయి. మాజీఎమ్మెల్యే జోగారావు సతీసమేతంగా నియోజకవర్గ వైసిపిశ్రేణులసమక్షంలో కేక్ కటింగ్ చేసి నియోజకవర్గ ప్రజలందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలోని పార్వతీపురం పట్టణం పార్వతీపురం సీతానగరం బలిజిపేట మండలాల నుండి పెద్దఎత్తున వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చేసి జోగారావుకు పుష్పగుచ్చాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.రెండురోజులనుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వైసీపీ శ్రేణులు, శ్రేయోభిలాషులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.వేలాది మంది వైసీపీ శ్రేణుల సమక్షంలో క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి పేరుపేరునా ప్రతి ఒక్కరికి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అందరికీ స్వీట్లు పంచ్ పెట్టడంతో పాటు క్రిస్టమస్ విందును ఏర్పాటు చేశారు. తాను ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంటూ మీ కష్టసుఖాల్లో భాగస్వామిని అవుతానని, నిరంతరం ప్రజా సేవలో ఉంటానని తెలిపారు. ఈకార్యక్రమంలో మూడు మండలాలు మరియు పురపాలక సంఘం ఎంపీపీలు, జడ్పీటీసీలు, పార్టీ అధ్యక్షులు, వైస్ ఎంపీపీలు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్ సభ్యులు, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

**చింతపల్లి :** నజరేయుడైన యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రామ గ్రామాన, గడపగడపలో, ప్రతి చర్చిలో క్రిస్మస్ పర్వదినాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. 2 వేల ఏళ్ల క్రితం బెత్లహేమ్ లో డిసెంబర్ 24న నడిరేయి పశువుల పాకలో మేరీ గర్భమున జన్మించిన యేసుక్రీస్తు జన్మదినం సందర్భంగా ప్రతి ఏటా డిసెంబర్ 25న ఉత్సాహ భరిత వాతావరణం లో జరుపుకునే పర్వదినం క్రిస్మస్. క్రిస్మస్ సర్వమానవాళికి పర్వదినం. ఈ పర్వదినం ఆర్భాటం కాదు క్రైస్తవ విశ్వాసం. సాక్ష్యం, ప్రేమ, ఐక్యత, ప్రార్థనా శక్తిని వృద్ధి చేసే మంచి తరుణం. క్రిస్మస్ అంటే యేసుక్రీస్తు ఆరాధన. యేసుక్రీస్తు మాదిరిగా నడుచుకోవడం, జీవించడం అని అర్థం. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా చింతపల్లి మండలంలోని వివిధ చర్చిలలో ఆయా చర్చి ల నిర్వాహకులు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక

ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ లు మాట్లాడుతూ యేసుక్రీస్తు జన్మ విశిష్టతను వివరించారు. 2 వేల ఏళ్ల క్రితం రోమన్ సామ్రాజ్యాన్ని పరిపాలిస్తున్న అగస్టా సిజర్ అనే అనే చక్రవర్తి రాజ్యంలో ఎంతమంది ప్రజలు ఉన్నారో లెక్క వేయాలనుకున్నాడని అందుకు వీలుగా ప్రజలందరూ డిసెంబర్ 25 లోగా తమ తమ స్వగ్రామాలకు వెళ్లాలని ఆజ్ఞాపించాడన్నారు. నజరేతు అనే పట్టణంలో మేరీ, జోసేఫ్ అనేవారు నివసిస్తూ ఉండేవారన్నారు. అప్పటికే మేరీకి జోసెఫ్‌తో వివాహం నిచ్చయమైందన్నారు. ఈ సమయంలో మేరీకి గాబ్రియల్ అనే దేవదూత కలలో కనిపించి నువ్వు కన్యగానే గర్భవతి అవుతావని ఒక కుమారునికి జన్మనిస్తావని అతనికి ఏసు అని నామకరణం చేయమని చెప్పి ఆ దేవదూత మాయమవుతాడన్నారు. ఆ తరువాత మేరీ గర్భవతి అవుతుందనీ గర్భవతి అన్న విషయం తెలుసుకున్న జోసెఫ్ ఆమెను వివాహం చేసుకోకూడదని భావించగా ఒక రోజు జోసెఫ్ కు కలలో దేవదూత కనిపించి మేరీని విడిచి పెట్టవద్దని ఆమె దేవుని వరం వలన గర్భవతి అయిందని, ఆమెకు పుట్టే బిడ్డ దేవుని కుమారుడనీ, తనను నమ్మిన ప్రజలందరినీ వారి పాపాల నుండి కాపాడే లోక రక్షకుడు అవుతాడని దేవదూత అతనికి చెప్పి అదృశ్యం అయ్యాడన్నారు. తరువాత జోసెఫ్ మేరీని వివాహం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ క్రమంలో రాజాజ్ఞను శిరసావహిస్తూ జోసెఫ్ తన స్వగ్రామమైన బెత్లహేమ్ కు బయలుదేరుతాడన్నారు. స్వగ్రామం చేరుకునేసరికి అక్కడ వారికి వసతి సౌకర్యం లేకపోవడంతో ఒక సత్రపు యజమాని వారిని తన పశువుల సత్రంలో ఉండేందుకు అవకాశం కల్పిస్తాడన్నారు. ఈ విధంగా సత్రంలోనే ఉంటూ గర్భవతి అయిన మేరీ శిశువుకు జన్మనిస్తుంది అన్నారు ఆ రాత్రి బెత్లహేమ్ లోని పొలాల్లో పశువుల కాపరులు తమ గొర్రెలను కాపలా కాస్తుండగా, ఓ దేవదూత వారి ముందు ప్రత్యక్షమై వారికి ఒక సంతోషకరమైన శుభవార్త చెప్పాడన్నారు. బెత్లహేమ్ లోని పశువుల పాకలో లోక రక్షకుడు జన్మించాడని ఆయనే అందరికీ ప్రభువు అని, ఆ శిశువు పొత్తిగుడ్డలలో చుట్టబడి పశువుల తొట్టెలో ఉంటాడని ఇదే మీకు గుర్తు అతడే లోకరక్షకుడని చెప్పి అదృశ్యం కావడంతో పశువుల కాపరులు హుటాహుటిన వెళ్లి పశువుల పాకలో శిశువును, మేరీ జోసెఫ్‌లను చూసి మిగిలిన వారందరికీ వారు దేవదూత చెప్పింది, వారు చూసింది ప్రజలందరికీ తెలియజేయడంతో నాటినుండి ప్రతి ఏటా డిసెంబర్ 24న అర్ధరాత్రి యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని మరుసటి రోజైన డిసెంబర్ 25న క్రైస్తవులంతా ఏసుక్రీస్తు జన్మదినాన్ని క్రిస్మస్ పర్వదినం గా ఘనంగా నిర్వహించు కుంటున్నారని ఈ సందర్భంగా చర్చి కాపరులు చింతపల్లి లో పి ఆర్ డేవిడ్, సాడిపేటలో ఇమ్మానుయేల్ స్తుతి ఆరాధన ప్రార్థనా మందిరంలో కాలేబు, అంతర్ల నిస్సి ప్రార్థనా మందిరంలో జాన్ బాబు (వీరబాబు), ఊబ పొలం గ్రామంలో ప్రార్థనా మందిరం వద్ద రాజు యేసు వరరావు లు వివరించారు.

**కొయ్యూరు :** నీ కొరకు రక్షకుడు పుట్టియున్నాడని, ఏసుక్రీస్తు చూపిన బాటలో నడవాలని లోక రక్షకుడైన ఏసుక్రీస్తు జన్మించిన రోజున క్రిస్మస్ పర్వదినాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రేమ అభిమానాలతో జరుపుకుంటారని దైవజనురాలు ఎ. సియోను కుమారి అన్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అత్యంత వైభవంగా ప్రజలు వేడుకలను జరుపుకున్నారు. ముఖ్యంగా రాజేంద్రపాలెం యునైటెడ్ చర్చిలో దైవజనురాలు ఎ. సీయోను కుమారి మాట్లాడుతూ



క్రైస్తవులకు క్రిస్మస్ పండుగ గొప్ప పండుగని ఈ పండుగను కుటుంబ సభ్యులందరితో కలసి ఆనందోత్సవాలతో జరుపుకోవాలని అన్నారు ప్రపంచ మానవాళికి ప్రేమ దయ అహింస మార్గాన్ని ఏసుక్రీస్తు చూపారని ఆమె తెలిపారు. మనకు అనేక మతాలు ఉన్నాయని అన్ని మతాలు కూడా ఒకే పోలికను కలిగి ఉన్నదని ప్రజలందరూ మానవత్వాన్ని కోరుకుంటారని అన్నారు కలిగి ఉండాలని తెలిపారు అహింస మార్గాన్ని ఆచరించడం ఇతరుల పట్ల ఆయన తలపెట్టకుండా ఉండడం ధర్మాన్ని నీవు కాపాడితే అది నిన్ను కాపాడుతుందని ఆమె తెలిపారు మనుషులు అని పిలవడానికి కారణం మానవత్వం కలిగి ఉండడం అని అన్నారు శాంతి పరోపకారం వంటి గుణాలతో మెలగాలని ఏసు చూపిన మార్గమని ఆమె తెలియజేశారు. ఈ సందర్భంగా చర్చి ఆవరణలో చిన్నారులు వివిధ పాటలకు నృత్యాలు వేస్తూ ఆనందంగా గడిపారు.

**ఎటపాక :** మండలంలోని తోటపల్లిలోని శ్రీ ఆదిత్య

స్కూల్‌లో ఘన:గా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా శ్రీ ఆదిత్య డైరెక్టర్ కడియాల వెంకట్ ఆధ్వర్యంలో రంగ రంగా వైభవంగ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో వెంకట్ మాట్లాడుతూ పండగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి గారు మాట్లాడుతూ మానవులు అందరు యేసుప్రభు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ప్రభు మార్గలలో నడుచుకోవాలని సందేశం ఇచ్చారు. ఈ సెలెబ్రేషన్లో అకాడమిక్ ఇంచార్జ్ చైతన్య , వైస్ ప్రిన్సిపాల్ నాగజ్యోతి, కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ సత్య మల్లిక పాల్గొన్నారు.

**కురుపాం :** గుడ్ సమారిటన్ లూథర్ న్ చర్చిలో పాస్టర్

రెవరెండ్. డి.రాజు ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసు క్రీస్తు జన్మదినోత్సవ ప్రాముఖ్యతను క్రైస్తవ సహోదరి, సహోదరులకు వాక్య సందేశాన్ని పాస్టర్ రాజు వివరించారు. క్రిస్మస్ పండగ సందర్భంగా అధిక సంఖ్యలో క్రైస్తవ విశ్వాసులు చర్చికి వచ్చి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రైస్తవ సహోదరి, సహోదరులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రిస్మస్ పండగ అంటే చాలా ప్రత్యేకమైనది. ఏసు క్రీస్తు ప్రపంచ యావత్ ప్రజానీకానికి ఆదర్శప్రాయుడు అన్నారు. ప్రతి ఒక్కరికి శాంతి, సంతోషం కలగజేయాలన్నారు. అనంతరం పాస్టర్ రాజు, సంఘ పెద్దలతో కేక్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు డి.రాజారత్నం, డి.ప్రదీప్, డి.జయ కుమార్, కోట సుందర్ సుదర్శన్, డి.జాన్, రత్నమ్మ, ఎస్ఐ షణ్ముఖరావు పాల్గొన్నారు.

**జియ్యమ్మవలస :** మండలంలో గల కుదమ పంచాయతీ పరిధిలో గల చినకుదమ గ్రామంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. అరకు పార్లమెంటరీ పార్టీ టిడిపి అధికార ప్రతినిధి దొంకాడ రామకృష్ణ కుటుంబ సమేతంగా క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి మండల ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఆయన సతీమణి మాజీ జెడ్పిటిసి సభ్యురాలు దొంకాడ మంగమ్మ, సమగ్ర శిక్ష జిల్లా

అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రెడ్డి తేజ, చర్చి పాస్టర్ డేవిడ్ పాల్, సంఘ పెద్ద సుందర్రావు, చిన్నారావు మరదల అప్పలనాయుడు, గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

**వై.రామవరం :** మండలంలో బుధవారం క్రిస్టమస్ డే ను

పురస్కరించుకుని పలు చర్చిలు ప్రార్థనా మందిరాల్లో వేడుకలు ఘనంగా జరిపారు. స్థానిక లూథరన్ చర్చిలో ఫాస్టర్ గాబ్రియేల్ ఆద్వర్యంలో క్రీస్తు పుట్టుకను వివరిస్తూ ప్రార్థనలు చేశారు. పాటలు, డాన్సులతో సందడి చేశారు. రిటైర్డు నక్కానహోం, కుటుంబరావు, పలువురు ఫాస్టర్‌లు, క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

**సీతానగరం :** మండలంలోని మంగళవారం అర్ధరాత్రి

నుండి బుధవారం సాయంత్రం వరకు వాడవాడలా క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గత రెండు రోజులుగా వర్షాలు పడుతున్న చర్చులన్నీ భక్తులతో కిటకిటలాడాయి. అన్నిగ్రామాల్లో చర్చిలు విద్యుత్ అలంకరణతో ఏర్పాటు చేశారు. క్రైస్తవ మత బోధనలను పెద్ద ఎత్తున వినిపించారు. చర్చలలో ఏర్పాటుచేసిన క్రిస్మస్ ట్రీలు అందరినీ ఆకర్షించాయి. మండల కేంద్రంలోని సీతానగరం, పెదభోగిల, చినబోగిలి, అంటి పేట, లచ్చయ్యపేట, జోగంపేట, గుచ్చిమి, మరిపివలస, నిడగల్లు, బూర్జ, పెదంకలం, గెడ్డలుప్పి, తామరకండి, గాదెలవలస, దయానిదిపురం, చినంకలాం, ఆర్ వెంకంపేట, వెంకటపురం, రంగంపేట, కోట సీతారాంపురం తదితర గ్రామాల్లో చర్చలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్రైస్తవ సోదరులు క్రైస్తవ గీతాలను ఆలపించారు. క్రైస్తవ గురువులు, పాస్టర్లు బైబిల్ లో ప్రధాన వాక్యాలను చదివి వినిపించారు. పెదభోగిలి, చినభోగిలిగ్రామంలో ఆర్ సి ఎం చర్చలలో ప్రత్యేక పూజలను నిర్వహించడంతోపాటు ఊరేగింపు కార్యక్రమాలను ఫాదర్ వర్గీస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

**చింతూరు :** ప్రపంచానికి శాంతి సందేశం అందించిన రూపకర్త కారణజన్ముడు ఏసుక్రీస్తు జన్మదిన వేడుకల్లో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ బుధవారం మండలంలోని సీఎస్ఐ చర్చ్, నిర్ణయ సంఘం చర్చ్, నిమ్మలగూడెంలోని ఏలిమో లలో జమాల్ ఖాన్ క్రీస్తు పుట్టినరోజు సందర్భంగా కేకును కట్ చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు ప్రపంచానికి రాకతో ప్రపంచ శాంతికై పాపుల రక్షణకై రక్త తర్పణం చేసిన మహనీయుడని కొని ఆడారు. ప్రతి ఒక్కరూ సాటి మానవుల పట్ల సానుభూతి దయ గుణంతో మెలగాలని కలిగిన వారు పేదవారికి సహాయ సహకారాలు అందించి మానవత్వం చాటుకోవాలని అప్పుడే క్రీస్తు కన్న కలలు ఆయన ఆశయాలు నెరవేరుతాయి అన్నారు. పాపులను కరుణించి, రోగులను అక్కున చేర్చుకున్న దయా గుణశాలి ఏసుక్రీస్తుని ఈ సందర్భంగా ఆయన కీర్తించారు. అనంతరం నూతన సంవత్సర 2025 క్యాలెండరు ఆవిష్కరించారు. ఈ

కార్యక్రమంలో జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు రియాజ్, రాచూరి శేఖర్, బిఎంఎస్ వైద్యులు లిఖిత, భవాని, హర్షియా, నాయకులు ముత్యాల శ్రీరామ్, సాల్మన్ రాజు, పొదిలి రామారావు తదితరులు పాల్గొన్నారు.

**వి.ఆర్.పురం :** అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలో నీ వి.ఆర్ పురం, రాజుపేట కాలనీ, రేఖపల్లి,

తదితర గ్రామాలలోని చర్చిలలో ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని క్రిస్టమస్ వేడుకలను బుధవారం ఆయా క్రీస్తు దేవాలయాలలో పాస్టర్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈవేడుకలలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అభిమానులు పాల్గొని మాట్లాడుతూ త్యాగం, ప్రేమ, కరుణ గొప్పతనాన్ని ఏసుక్రీస్తు తన బోధనలు ద్వారా విశ్వ మానవాళికి తెలియచేసారని. క్రీస్తు అనుసరించిన మార్గం ఎంతో ఆదర్శం. యేసుక్రీస్తు ప్రపంచ సర్వమత శాంతి స్థాపన కొరకు పుట్టిన మహనీయుడు, గొప్ప శాంతి దూత, శత్రువులను సైతం క్షమించమని చెప్పిన కరుణామూర్తి. ఆయన చూపిన శాంతి మార్గంలో పయనించాలనీ. క్రిస్మస్ వేడుకలను ఘనంగా, ఆనందోత్సాహల మధ్య జరుపు కోవడం ఆనందదాయకమని వారన్నారు. ఈ క్రిస్టమస్ వేడుకలలో భాగంగా ఆయా క్రీస్తు దేవాలయాలలో వృద్ధులకు, వికలాంగులకు, విశ్వాసకులకు దుస్తులు పంపిణీ చేశారు. అందరూ కలిసి సహపంక్తి భోజనాలను చేశారు.

**దుంబ్రిగూడ:** మండలంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగింది. క్రీస్తు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పురవీధుల్లో ర్యాలీని నిర్వహించారు. ప్రార్ధన మందిరాల్లో

ప్రత్యేక ప్రార్ధనలతో క్రైస్తవ సోదరి, సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని సీయోను, యూసీఐఎం, బేతేలు, షారోను, ప్రార్ధన మందిరాల్లో కేకును కట్ చేసి పేద వృద్ధులు, వితంతువులకు చీరలను పంపిణీ చేశారు క్రిస్మస్ వేడుకలతో ప్రార్ధన మందిరాల్లో విద్యుత్తు దీపాలు విరజిమ్మాయి.

**మక్కువ :** మండలంలోని క్రిస్మస్ వేడుకలును బుధవారం పిల్లాపాపలతో ప్రార్థనలతో మండలంలోని క్రిస్మస్ వేడుకలును బుధవారం పిల్లాపాపలతో ప్రార్థనలతో ఘనంగా క్రిస్టమస్

వేడుకలు జరుపుకున్నారు. పలు చర్చిలలో ఏసుక్రీస్తు యొక్క సందేశాన్ని విశ్వాసకులకు వివరించారు. విశ్వాసకులు అధిక సంఖ్యలో ప్రార్ధన మందిరాలలో భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. స్థానిక సీ.ఆ.ర్సి.చర్చి లో బ్రదర్ రామకృష్ణారెడ్డి, ఎస్ జయరాజు, తిమోతి ఆధ్వర్యంలో విశ్వాసకుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. పాస్టర్స్ అందరికీ ఎల్ఈడి చార్జింగ్ లైట్లు వితరణ చేపట్టారు. కార్యక్రమంలో విశ్వాసకులు పాల్గొన్నారు అదేవిధంగా మండలంలోని క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. పలు చర్చిలలో ఏసుక్రీస్తు యొక్క సందేశాన్ని విశ్వాసకులకు వివరించారు. విశ్వాసకులు అధిక సంఖ్యలో ప్రార్ధన మందిరాలలో భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. స్థానిక సీ.ఆ.ర్సి.చర్చి లో బ్రదర్ రామకృష్ణారెడ్డి, ఎస్ జయరాజు, తిమోతి ఆధ్వర్యంలో విశ్వాసకుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. పాస్టర్స్ అందరికీ ఎల్ఈడి చార్జింగ్ లైట్లు వితరణ చేపట్టారు. కార్యక్రమంలో విశ్వాసకులు పాల్గొన్నారు అదేవిధంగా మండలంలోని క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.

## తుఫాన్‌తో పాడైన ఇళ్లకు నష్టపరిహారం ఇవ్వాలి

**విశాలాంధ్ర-జియ్యమ్మవలస :** తుంబలిలో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు దళితులు, గిరిజనులు స్లాబ్ ఇళ్లు పాడైపోయి స్లాబ్ లు పెచ్చులు వూడిపోయి కారిపోతున్నాయని సిపిఎం పార్టీ మండల కమిటి సభ్యులు గరుగుబిల్లి శ్రీనివాసరావు అన్నారు. పాడైన ఇళ్లను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ దళితులు, గిరిజనులకు ఎప్పుడో 30 సంవత్సరాల క్రితం ప్రభుత్వం పక్కా ఇళ్లు మంజూరు చేసిందని అప్పుడు కట్టిన ఇళ్లు పాడై కురుస్తున్న ఇళ్లు స్లాబ్లు కారిపోతున్నాయని ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తుంబలిలో పాలక శ్రీరాములు తదితరుల ఇళ్లు పడి పోయిన పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు.

## బిజెపిలోకి తెలుగు తమ్ముళ్లు

### నాయకత్వ నిర్లక్ష్యమే మార్పుకు కారణం

**విశాలాంధ్ర-దేవీపట్నం :** దేవీపట్నం మండలంకు చెందిన పలువురు టిడిపి నాయకులు బుధవారం నాడు గోకవరంలో జరిగిన బిజెపి పార్టీ మీటింగ్ లో కంబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరడం జరిగింది. ఎన్నో ఏండ్లుగా టిడిపిలో క్రియాశీలకంగా అరకు పార్లమెంట్ నియోజకవర్గం రైతు సంఘం అధ్యక్షులు పనిచేస్తున్న గా దాకారపు సత్యనారాయణ అదే విధంగా పోతవరం గ్రామానికి చెందిన

తుర్రం సుబ్బారావు దొరలు బిజెపిలో చేరారు. టిడిపి లో మండల నాయకుల ఒంటెద్దు పోకడలే పార్టీ ని వీడటానికి కారణం అన్నారు. ఈ విషయంపై బిజెపిలో చేరిన నాయకులు వివరణ అడగ్గా దేవీపట్నం మండలంలోని టిడిపి నాయకత్వం వహిస్తున్న కొంతమంది నాయకులు మమ్మల్ని పట్టించుకోవడంలేదని మేము మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో మేము పార్టీ కోసం ఎంతగానో కష్టపడ్డామని పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మమ్ములను ఎవరూ పట్టించుకోవడంలేదని దేవీపట్నం మండలంలో టిడిపి ఉందా లేదా అనే విధంగా తయారయ్యిందని అందువలన మాకు విలువ లేనిచోట మేము ఉండలేక పార్టీ మారుతున్నామని తెలిపారు.ఇప్పటికే ఇందుకూరు పేట లో కాపు సామాజిక వర్గానికి చెందిన జనసేన వైపు అడుగులు వేయటం ఇప్పుడు బిజెపి తో తమ్ముళ్లు చేతులు కలపటం చూస్తే మండలంలో టిడిపి భవితవ్యం పై తిరోగమ పవనాలు వీస్తున్నాయి. ఇప్పటికైనా నియోజకవర్గ నేతలు దృష్టి సారించక పోతే టిడిపి భవితవ్యం ప్రశ్నార్థకంగా మారే పరిస్థితులు ఉన్నాయి. ఇదే విధంగా మరికొందరు పార్టీ మారే ఆలోచనలో ఉన్నారని దాకారపు సత్యనారాయణ అన్నారు . ఇప్పటికైనా పార్టీ అధిష్టానం దృష్టి సాధిస్తే మంచిదని కొంతమంది టిడిపి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

## రత్నంపేటలో అటల్ బిహారీ శతజయంతి వేడుకలు

### గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి అని రాజు

**విశాలాంధ్ర-కొయ్యూరు :** భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ శత జయంతి వేడుకలు మండలంలో రత్నంపేట గ్రామంలో అట్టహాసంగా జరిగాయి. అటల్ బిహారి వాజ్ పేయి చిత్రపటానికి గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అరిమెల రాజు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు రత్నంపేట గ్రామంలో అరిమెల రాజు స్వగృహం వద్ద బూత్ నెంబర్

105లో అటల్ బిహారీ జయంతిని నిర్వహించడం జరిగిందన్నారు. అటల్ బిహారీ వాజపేయి జయంతిని జాతీయ సువరిపాలన దేవస్‌గా నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు రీముల చంద్రరావు, కార్యకర్తలు దూరి భవాని దూరి రాజబాబు పాతి జ్యోతి విజయ్ కుమార్ రాణి ప్రైజ్ గిఫ్ట్ తదితరులు పాల్గొన్నారు.

## 26న ఏపీ టీచర్ ఫెడరేషన్ జిల్లా స్థాయి ధర్నా తాత్కాలిక వాయిదా : ఎపిటిఎఫ్

**విశాలాంధ్ర-జియ్యమ్మవలస :** రాష్ట్రంలో గల అన్ని జిల్లాలలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 26, 27 తేదీల్లో నిర్వహించు ధర్నా కార్యక్రమం వివిధ శిక్షణ సమావేశాలు ఉండటం కారణంగా తాత్కాలిక వాయిదా వేయడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి పువ్వల ధనంజయరావు, పార్వతీపురం మన్యం జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి. ధనుంజయ నాయుడు, పి.కూర్మి నాయుడులు ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**విశాలాంధ్ర-సీతానగరం :** మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారంనాడు ఎంపీపీ బలగ రవణమ్మ అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీఓ పాండ్రంకి త్రివిక్రమరావు తెలిపారు. సర్వసభ్య సమావేశంతోపాటు బడ్జెట్ సమావేశం కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈసమావేశానికి అన్నిశాఖల అధికారులు పూర్తిస్థాయి వివరాలుతో హాజరుకావాలని కోరారు. ఈ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు సర్పంచులు హాజరు కావాలని కోరారు.

విశాలాంధ్ర
పేజి : 3
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
గురువారం 26, డిసెంబరు 2024

## సైబర్ నేరాలపై అవగాహన

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని మరిపివలస కూడలివద్ద వర్షం పడుతున్న సీతానగరం ఎస్సై రాజేష్, ఏఎస్ఐలు లంక శ్రీనివాసరావులఆధ్వర్యంలో బుదవారం అవగాహన కార్యక్రమాలతో పాటు గతంలో విధించిన అపరాధరుసుమువసూలు కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కార్యక్రమాలను ప్రతీరోజు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైబర్ నేరాలపై కూడా అవగాహన కల్పిస్తున్నామన్నారు.ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ లేకపోతే అపరాదరసం వేయడం జరుగుతుందన్నారు. వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఆరుబయట మద్యం తాగే వారిపై కూడా తగు కేసులను నమోదు చేస్తున్నట్లు తెలిపారు. మహిళా చట్టాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికునికి విద్యుత్ శాఖ పరిహారం ఇవ్వాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : విధి నిర్వహణలో ఎలక్ట్రికల్ షాక్ తో సొమ్మసిల్లిన అప్కాస్ విధాన పారిశుద్ధ్య కార్మికుడు జలగడుగుల సత్తిరాజు కు విద్యుత్ శాఖ పరిహారం ఇవ్వాలని సిఐటీయు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ,పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి పాకల సన్యాసిరావు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక జిల్లా ఆసుపత్రిలో సత్తిరాజు ను పరామర్శించారు. తొమ్మిదవ వార్డ్ పల్లెం వారివీధి జంక్షన్ వద్ద ఐరన్ ఎలక్ట్రికల్ పోల్ కి సత్తిరాజు కాలు తగిలి కరెంట్ షాక్ వలన వెంటనే సొమ్మసిల్లి పడిపోయాడని, సకాలంలో శానిటరీ ఇన్స్పెక్టర్ కెవిపి రాజు స్పందించి ఆసుపత్రికి తరలించడం వలన ప్రాణాపాయం తప్పిందన్నారు. ఇనుప విద్యుత్ స్తంభం తగలడం వలన ఈ ప్రమాదం జరిగిందని కావున విద్యుత్ శాఖ వారు సత్తిరాజు కుటుంబానికి కొంతమేర నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖ అధికారులు వర్షాకాలంలో ప్రమాదాలు జరగకుండా భాధ్యతగ వ్యవహరించాలని కోరారు.

## పెంచిన విద్యుత్ చార్జీలపై ఈనెల 27 నిరసన విజయవంతం చేయండి

**మాజీ ఉపముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి**

విశాలాంధ్ర-కురుపాం : కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెంచిన విద్యుత్ చార్జీల పై ప్రజలు తరుపున పోరాటం చేయాలని ,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు డిసెంబర్ 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో చేపడుతున్న నిరసన ,వినతిపత్రం అందజేసే కార్యక్రమం విజయవంతం చేయాలని మాజీ ఉపముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ డిశంబర్ 27న కురుపాంలో పార్టీ శ్రేణులు, ప్రజలతో సంయుక్తంగా ర్యాలీగా వెళ్లి విద్యుత్ శాఖ ఎఈఈ లేదా డిఈఈ కి వినతిపత్రం సమర్పించాలని సూచించారు. 27 వ తారీఖున కురుపాం నియోజకవర్గ హెడ్ క్వార్టర్‌లో జరిగే ఈ కార్యక్రమానికి గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు మొత్తం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు

విశాలాంధ్ర-సీతానగరం : మండల కేంద్రంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా చేస్తున్నారు.శ్రీమహావిష్ణువుకు ఎంతో ఇష్టమైన ధనుర్మాసంలో భక్తులు గోవిందమాలధరించి పూజలు చేస్తున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ప్రతిరోజు ఆలయుంచుట్టూ పల్లకి ఊరేగింపును గోవింద నామస్మరణతో చేస్తున్నట్లు అర్చకులు పీసపాటి శ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యులు తెలిపారు. జనవరి 13వరకు ప్రతీరోజు ప్రత్యేకపూజలు, తిరుప్పావై పఠనం, గోదాదేవీ కళ్యాణం, నగర సంకీర్తన, కీర్తనలు,భజనలు పంటికార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త దంపతులు చెలికాని వెంకటగోపాలకృష్ణ భారతి దంపతులు, గోవిందమాల భక్తులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొంటున్నారు. లచ్చయ్యపేటలోని ఎన్‌సిఎస్ చక్కెర కర్మాగార ఆవరణలోని ఉన్న శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలోకూడా ధనుర్మాస పూజలను నిర్వహిస్తున్నట్లు ఆలయఅర్చకులు శ్రీనివాసాచార్యులు పవన్ ఆచార్యులు తెలిపారు.

## ముమ్మరంగా వాహన తనిఖీలు

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం సీలేరులో బుధవారం ఐటిఐ జంక్షన్ వద్ద ఆంధ్ర ఒరిశా సరిహద్దు ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలను సీలేరు పోలీసులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. సీలేరు సరిహద్దు ప్రాంతాల్లో పండించిన గంజాయిని టూరిస్టుల ముసుగులో తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌తో పాటు ఇతర రాష్ట్రాలకు స్మగ్లర్లు ముఠాలు అక్రమ రవాణాకు పాల్పడుతున్నారన్న నిఘా వర్గాల పక్కా సమాచారంతో స్థానిక ఎస్సై రవీంద్ర ఆధ్వర్యంలో గంజాయి అక్రమ రవాణాపై పోలీసు నిఘా పెట్టారు. ఈ నేపధ్యంలో స్థానిక ఐటిఐ కూడలి వద్ద సీఆర్‌పిఎఫ్, సివిల్ పోలీసు బలగాలను మోహరించి దారకొండ ఒడిశా చిత్రకొండ ప్రాంతాల నుంచి తెలంగాణ రాష్ట్రం వైపు వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. వాహనాలు ప్రయాణించే వారిని ఎక్కడి నుంచి వస్తున్నారు ఎక్కడికి వెళ్తున్నారు అని ఆరా తీశారు.

## దారకొండలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - సీలేరు : జీకేవీధి మండలం దారకొండలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్లోరీ సీబీఎం చర్చి సంఘ కాపరి డాక్టర్ బీసఫ్ జయరాజ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉదయం నుంచి క్రైస్తవులు ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. అనంతరం ఏసుప్రభు గీతాలను ఆలపించడంతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

## డ్రైవర్‌కు అండగా నిలిచిన స్నేహితులు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: కష్టములో ఉన్న డ్రైవర్‌కు స్నేహితులు అండగా నిలిచారు. వివరాలలోకి వెళితే గత కొద్దిరోజుల క్రితం కొమరాడ మండలంలోని కందివలస గ్రామానికి చెందిన డ్రైవర్ కోరాడ గణపతికి రోడ్డు ప్రమాదంలో వెన్నెముకకు ప్రమాదం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న పార్వతీపురం మినీ ట్రక్ బొలేరో ఓనర్స్, న్యూ హెచ్‌ఎంసి విజయనగరం డ్రైవర్స్ కార్మిక సోదరులందరూ కలిసి కష్టకాలంలో నీకు తోడుగా మేమున్నామంటూ తోటి కార్మికుని కుటుంబాన్ని పరామర్శించి 33 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఏ అవసరములోనైనా మేమున్నామంటూ మానవత్వం చాటుకున్నారు.

## ఎస్సై వెంకటేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి

విశాలాంధ్ర-గంగవరం : ఇటీవల నూతన ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న బి.వెంకటేష్‌ను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ నిడమర్తి చినబాబు, సూరంపాలెం పంచాయతీ సర్పంచ్ బల్లెం శివదొర, మండల ఎంఆర్పిఎస్ కో కన్వీనర్ ఈదుల సత్య కొండబాబు, బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎస్సై వెంకటేష్‌కు సాలువ కప్పి పూలబొకేతో అభినందించారు. ఈసందర్భంగా మండలంలో కొన్ని సమస్యలను వివరించారు. వరి కోత మిషన్లు దమ్ము ట్రాక్టర్లు తారు రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతూ రోడ్డును ధ్వంసం చేస్తూ, మట్టి బెడ్డను రోడ్డుపై విడిచిపెట్టుకుంటూ వెళ్లడం వల్ల, ఇటీవల పడుతున్న వాన చినుకులకు రోడ్డు మట్టి రోడ్లను తలపిస్తూ ఉండడం వల్ల వాహనదారులకు చాలా ఇబ్బందులు కలుగుతున్నట్లు ఎస్సై వారి దృష్టికి తీసుకువచ్చారు. అలాగే మండల పరిధిలోనాటు సారాను నిర్మూలించాలని ఎస్నుకోవడం జరిగిందన్నారు. ఈ విషయమై ఎస్ఐ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

## ముమ్మరంగా టిడిపి సభ్యత నమోదు

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : ఈరోజు అరకు వెల్లి నియోజకవర్గం దుంబ్రిగూడ మండలం పోతంగి పంచాయతీ కి చెందిన రంగానీవలస గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తుడుము సుబ్బారావు ఎక్స్ ఎంపీపీ కొర్ర దన్నే రావు బూత్ ఇన్చార్జి కొర్ర రవి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## శారీరక దృఢత్వానికి మందులే కాకుండా మనోధైర్యం ఉండాలి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో.. ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్**

విశాలాంధ్ర-చింతూరు : తెలంగాణ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ మార్క్ లిస్ట్ సీనియర్ నేత ప్రస్తుత రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం బుధవారం ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం నిమ్మల గూడెం గ్రామంలో ఉన్న ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకె సెట్ ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ ఆశ్రమానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఒకరినొకరు కరచాలనం చేసుకొని ఉత్సాహభరిత వాతావరణం లో మాట మంతి కొనసాగించారు. జమాల్ ఖాన్ సేవా కార్యక్రమాలను మీడియా మాధ్యమాల ద్వారా తెలుసుకున్న వీరభద్రం మాట్లాడుతూ ప్రపంచానికి ప్రస్తుతం కావాల్సింది ఆరోగ్యం అందించే నాణ్యమైన వైద్యమే అని నేటి సమాజంలో రసాయనిక జంక్ ఫుడ్స్ కలుషిత ఆహారాలు తీసుకుంటున్న మనుషులు రోజుకో కొత్త వ్యాధులతో బాధపడుతున్నారని దీనివల్ల కుటుంబానికి దేశ ఆర్థిక వ్యవస్థ పై తీరని ప్రభావం పడుతుందని అన్నారు. జమాల్ ఖాన్ మాట్లాడుతూ ఆయుష్ కంపెనీ అటవీ శాఖ వారు ముందుకు వచ్చి సహకరిస్తే విలువైన ఔషధ మొక్కలు పెంచే దిశగా ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలకు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు అంతర్జాతీయ మార్కెట్లో కూడా ఔషధ మూలికలు అందించే దిశగా కృషి చేయవచ్చన్నారు. అలో పతి కంటే ఆయుర్వేదంలోనే దీర్ఘకాలిక వ్యాధులకు సరైన ఔషధనం కలిగి ఉందని రాబోయే తరాల వారికి ఆయుర్వేద వైద్యమే దివి ఔషధంగా సంజీవినిల ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఇరువురి సంభాషణలు ఆహ్లాదకర ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి . ఈ కార్యక్రమంలో తెలంగాణ సీనియర్ సిపిఎం నాయకులు బ్రహ్మాచారి. చింతూరు సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు పల్లపు వెంకట్.సీసం సురేష్. పోడియం లక్ష్మణ్. కారం సుబ్బారావు. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పీసా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-చింతపల్లి : ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని పంచాయతీలలో పీసా దినోత్సవాన్ని నిర్వహించారు. అందులో భాగంగా మండలంలోని అంజలి శనివారం పంచాయతీ కేంద్రంలో ఆ పంచాయతీ సర్పంచ్ పేట్ల రాజుబాబు ఆధ్వర్యంలో పీసా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో పీసా చట్టం అమలుకు ప్రజల సహకారం అవసరమని, ఈ చట్టంతో గ్రామసభలు బలోపేతం అవుతాయన్నారు. గ్రామ సభల ఆమోదంతోనే గిరిజన గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతంలో పీసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి గిరిజనుడిపై ఉందని, పీసా చట్టం ద్వారా గ్రామసభలను నిర్వహించుకుని, దాని ఆమోదంతోనే ప్రకృతి వనరులు, సహజ సిద్ధమైన అడవుల సంరక్షణ వంటి వాటిని పరిరక్షించుకో గలిగే అవకాశం ఉందన్నారు. గిరి గ్రామాలకు విద్యా, వైద్యం, త్రాగునీటి సౌకర్యంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనను గ్రామసభల ఆమోదంతోనే అభివృద్ధి కార్యక్రమాలను చేసుకోగలమన్నారు. గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు పీసా చట్టంతో పరిరక్షించబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావు, ఎన్డీఏ కూటమి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కుంభకర్ణ నిద్రలో కూటమి ప్రభుత్వం

**ఒకవైపు క్రిస్మస్... మరో వైపు వర్షం ఐనా కొనసాగిన దీక్ష...**

విశాలాంధ్ర-బెలగాం : ఒకవైపు క్రిస్మస్, మరో వైపు నిరంతరాయంగా కురుస్తున్న వర్షంలో గిరిజన గురుకుల ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు దీక్ష కొనసాగించారు. ఉపాధ్యాయులు ఇందిరా కుమారి, దీపరాణి, కామేష్, శివ, శంకర్రావు, రంగారావు, మురళి, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు రంజిత్‌కుమార్ పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ మాట్లాడుతూ రాష్టంలో కూటమి ప్రభుత్వం గిరిజన గురుకుల ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయుల విషయంలో 'కుంభ కర్ణ' నిద్రలో ఉందని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను తీర్చాలని డిమాండ్ చేసారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి గెలిచిన కూటమి ప్రభుత్వం ఆహామీలు నెరవేర్చక పోతే సమ్మకద్రోహం చేసిన ప్రభుత్వంగా చరిత్రలో నిలిచి పోతుందని అన్నారు. ఇప్పటికైనా నిద్రవీడి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వలన గిరిజన విద్య మిధ్య గా మారుతోందని తెలిపారు.

## మన్యంలో ఘనంగా క్రిస్మస్



విశాలాంధ్ర-సీతంపేట: మండలంలో క్రిస్మస్ వేడుకలు క్రిస్టియన్స్ ఘనంగా నిర్వహించుకున్నారు సోమగండి ఆర్సీయం చర్చిలో క్రిస్మస్ ఆరాధన నిర్వహిస్తున్న ఫాదర్ విద్యాసాగర్ ప్రార్ధనలు ఘనంగా చేశారు. అదేవిధంగా మండలంలో అనేక గ్రామాల్లో ఉన్న చర్చిల్లో ప్రార్ధన చేసి క్రిస్మస్ పండుగను ఘనంగా చేసుకున్నారు.

గంగవరం : క్రీస్తు బోధనలు చేకూరుస్తాయని దైవ సన్నిధి మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు, మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు అన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా దైవ సన్నిధి మినిస్ట్రీస్ చర్చిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసుక్రీస్తు సందేశాలను, ఆయన పడిన బాధలను వివరించారు. సమస్త జనులు ఉండాలని ప్రార్ధనలు బట్టలు, క్రిస్మస్ కానుకలు అందజేశారు. కార్యక్రమంలో పాస్టర్ జి ప్రసాద్, ఎం బాబురావు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు అన్నదాతలు కష్టాలు

విశాలాంధ్ర-మక్కువ : మండలంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గాను అన్నదాతలు నష్టాల పాలు అయ్యారు ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో చేతికొచ్చిన పంట నేలపాలు అయిందని రైతులు లబోదిబోమంటున్నారు ప్రతి మొక్కజొన్న వరి రైతులు తీవ్ర నష్టపోయారు శాంతి స్వరం గ్రామానికి చెందిన మత్స్య స్వామి నాయుడు గుంపమ్మ మూడున్నర ఎకరాల నేలపాలు అయిందని రైతులు లబోదిబో మంటున్నారు అధికారులు ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.